క్లుప్తంగా

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్ : హిందీ మంచ్ సంస్థ ఆధ్వర్యంలో ఖ్యాతీ వృద్ధాశ్రమంలో గురువారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు దొంతం పార్వతీశం, రొంపివలస రామారావులు మాట్లాడుతూ హిందీ మంచ్ ఆధ్వర్యంలో జాతీయ భాష హిందీ ప్రచారం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రావణి, విశాఖ గ్రామీణ బ్యాంకు మేనేజర్ దొంతం సత్యనారాయణ పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తుల వితరణ



తామాడలో దుస్తులు పంపిణీ చేస్తున్న సంఘం సభ్యులు

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని తామాడలో శ్రీకాకుళం పట్టణ పట్టుశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టుశాలీ కులస్తుల్లో నిరుపేదలకు గురువారం దుస్తులు పంపిణీ చేపట్టారు. సంక్రాంతి సందర్భంగా ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జిల్లాలోని సురవరం, బొంతలకుడూరు, ధర్మవరం, జాడపేట తదితర గ్రామల్లో 350 మందికి దుస్తులు పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుంటుకు చంద్రశేఖర్, పేకల రామకృష్ణ, అల్లంశెట్టి మోహన్‌రావు తెలిపారు. సంఘ నాయకులు ఎం.బస్వరాజు, డి.హరీష్, కె.రాము, సింహాద్రప్పడు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మైదానం అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: మండలంలోని పొన్నాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానానికి శ్రీవేంకటేశ్వర ఎంటర్‌ప్రైజస్ అధినేత నటుకుల మోహనరావు, మహాధాన్ అగ్రిటెక్ ఆర్థిక సౌజన్యంతో ఆటస్థలం అభివృద్ధికి ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మానసిక, శారీరక ఎదుగుదలకు ఆటలు దోహదపడతాయన్నారు. దాతల సాయం అభినందనీయమన్నారు. మండల విప్ బగ్గు రాజారావు, నేతింటి నీలమప్పడు, ఎంపీటీసీ సభ్యుడు పప్పల వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నైరాలో పారిశుద్ధ్య పనులు



పనులు నిర్వహిస్తున్న కార్మికులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని నైరా, వెంకటాపురం, చల్లవానిపేట, బీసీ, ఎస్సీ కాలనీల్లో పంచాయతీ సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్ ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి రోడ్లు శుభ్రం చేయించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విద్యార్థులతో త్రినాథరావు దంపతులు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): గత ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది నాయీబ్రాహ్మణ విద్యార్థినులకు రూ.5వేలు చొప్పున విశ్రాంత ఉపాధ్యాయులు దొంతకుర్తి త్రినాధరావు, నిర్మల దంపతులు అందించారు. నగరంలోని జ్యోతిరావుపూలే కాలనీలోని నాయీబ్రాహ్మణ సంక్షేమ భవనంలో గురువారం వారుమాట్లాడుతూ నిరుపేద నాయీబ్రాహ్మణులకు ఆదుకోవడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్, మైన్స్ ఏడీ వేంకటేశ్వరరావు, సంఘ జిల్లా అధ్యక్షుడు కొరుపూరు గజపతి, పట్టణ అధ్యక్షుడు గులిమి సింహాచలం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రొౌతు శంకరరావు పాల్గొన్నారు.

పట్టణానికి పండగ కళ





బలగలో బొమ్మల కొలువు, పిండివంటల ప్రదర్శన

సంక్రాంతి పండగ వస్తుందంటే చాలు ముత్యాల ముగ్గులు, గొబ్బెమ్మలు, బంతిపూల తోరణాలు, కొత్త దుస్తులు, పిండివంటలు.. ఇలా ఎక్కడ చూసినా హడావిడే. అయితే ఈ సందడంతా పల్లెల్లో కాస్త ఎక్కువ. అయితే ఇప్పుడు పట్టణంలోనూ పండగ సందడి ఎక్కువైంది. ఉదయాన్నే హరిదాసుల కోలాహలం మొదలు రాత్రి బొమ్మల కొలువు వరకు పండగ వాతావరణంతో పట్టణం కళకళలాడుతోంది.

– శ్రీకాకుళం కల్చరల్/శ్రీకాకుళం న్యూకాలనీ



హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



బలగలో చిన్నారులకు భోగిపండ్లు పోస్తూ..



జీటీ రోడ్డులో దుస్తులు కొనుగోలు చేస్తూ..



షాపింగ్‌మాల్‌లో రద్దీ



ఫుట్‌పాత్‌పై వస్త్రాలు కొనుగోలు చేస్తున్న మహిళలు



శ్రీకాకుళంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాల విజేతలకు బహుమతుల ప్రదానం



మార్కెట్లో చెంచు నృత్యాలు



గంగిరెద్దులు

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి



ఐడీ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లకు గురువారం ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి మరింత విస్తృతంగా సోషల్ మీడియా ద్వారా తీసుకెళ్లాలన్నారు. ప్రతిపక్షాల కుటిల రాజకీయాలను, బూటకపు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మరలా రావాలి జగన్.. కావాలి కిరణ్ అనే నినాదం ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎండీయూ ఆపరేటర్లు..

ప్రజలకు సకాలంలో నిత్యావసర సరకులు అందిస్తున్న ఎండీయూ ఆపరేటర్ల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కిరణ్ కుమార్ అన్నారు. రణస్థంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎండీయూ ఆపరేటర్లు

కిరణ్‌కుమార్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

అనంతరం ఎండీయూ అపరేటర్లు మాట్లాడుతూ.. రేషన్ ఇచ్చే సమయంలో రెండుసార్లు వేలిముద్రలు వేయడం వల్ల సరుకులు అందించేందుకు తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. గత ఆరు మాసాలుగా ఈ సమస్య తీవ్రంగా ఉందని, లబ్ధిదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎండీయూ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రౌతు సూర్యనారయణ, నాలుగు మండలాల అధ్యక్షులు అప్పలనాయుడు, విశ్వనాథం, రవి, దామోదర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

శ్రీకాకుళం రూరల్: అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మండల పరిధిలోని కిష్టప్పపేటలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ప్రజల ముందుకు రాగలుగుతున్నామని చెప్పారు. ఈ ప్రభుత్వంలో మంచి జరిగితే వైఎస్సార్ సీపీకి ఓటేసి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు బాణ నర్సింగరావు, పార్టీ యువజన విభాగం కార్యదర్శి గుండ హరీష్, నాయకులు గుండ డిల్లీరావు, బాణ శ్రీను, చల్లా గోవింద, భగవాన్‌దాస్, బాణ తిరుపతిరావు, అల్లు లక్ష్మీనారాయణ, గుండ మోహన్, మూకళ్ల



పథకాల కరపత్రాన్ని అందిస్తున్న . దర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

తాతబాబు, చిట్టి జనార్ధనరావు, గొండు కృష్ణ, బగ్గు అప్పారావు, నక్క శంకర్, యజ్జల గురుమూర్తి, బలగ గణపతి పట్నాయక్, అల్లు లక్ష్మీనారాయణ, గంగు నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యం

జి.సిగడాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం, స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కృషితోనే అన్ని గ్రామాలూ అభివృద్ధి పథంలో ఉన్నాయని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అధిష్టానం ఆదేశాలను ప్రతిఒక్కరూ పాటించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్



మాట్లాడుతున్న వెంకటరమణ

ఎంపీపీ తోలేటి వెంకటరావు, పార్టీ నాయకులు ముద్దాడ గౌరీ, మహదాస్యం నారాయణరావు, డకర సురేష్‌కుమార్, అలపాన శ్రీనివాస్‌రెడ్డి, దున్నా రాంప్రసాద్ పాల్గొన్నారు.

బీసీలకు సముచిత స్థానం

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): బీసీలకు వైఎస్సార్ సీపీ సముచిత స్థానం కల్పించిందని ఏపీ బీసీ సంఘం స్టేట్ కన్వీనర్ పీతాని ప్రసాద్ అన్నారు. శ్రీకాకుళంలోని రెవెన్యూ అతిథి గృహంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నామన్నారు. చట్టసభల్లోబీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు వచ్చినప్పుడు మాత్రమే బీసీలకు నిజమైన స్వాతంత్య్రం వచ్చినట్లు అవుతుందన్నారు. చక్కటి సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్ బీసీల పక్షపాతిగా



మాట్లాడుతున్న పితాని ప్రసాద్

పేరు గడించారని అన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి దామోదర్, జిల్లా కన్వీనర్ పేడాడ హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బేడా సేవ

పాలకొండ రోడ్డులోని కోదండరామాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా గోదాదేవికి బేడా సేవ ఉత్సవం గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు, పద్మనాభాచార్యులు ఆధ్వర్యంలో గోదాదేవిని బేడా మండపం చుట్టూ పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా అభినయ నృత్యనికేతన్ గురువు నీరజా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలోకోలాటం, నృత్య ప్రదర్శన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. – శ్రీకాకుళం కల్చరల్



కోలాటం చేస్తున్న మహిళలు



చిన్నారుల నృత్య ప్రదర్శన



పల్లకిలో గోదాదేవి ఊరేగింపు



రాధాకృష్ణుల అవతారం

సంక్షిప్తంగా..

షిర్డీసాయికి విశేష పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొందిలీపురంలో దర్బార్ షిరిడీసాయి బాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మల ఆధ్వర్యంలో స్వామివారి మూడు హారతులు ఇచ్చి అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు బార్ అసోసియేషన్ సమావేశం

శ్రీకాకుళం పాతబస్టాండ్: న్యాయవాదుల జిల్లా బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు బార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు, కార్యదర్శి పొన్నాడ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బార్ ప్రతినిధులు, న్యాయవాదులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారికి ఆనుకుని కింతలిమిల్లు వద్ద ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

ఎచ్చెర్ల: మండలంలోని ఎచ్చెర్ల గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.4 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి గురువారం ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోరీలపై అప్రమత్తం

ఎచ్చెర్ల క్యాంపస్: సంక్రాంతి సెలవులకు సొంత గ్రామాలకు వెళ్లేవారు, ఇళ్లకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌కు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. స్టేషన్‌లో గురువారం ఆయన మాట్లాడారు. ఇళ్లలో విలువైన వస్తువులు, బంగారం, వెండి, నగదు వంటివి ఉంచవద్దని సూచించారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఇళ్లకు సంబంధించి జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. దేవాలయాలు, అపార్ట్‌మెంట్‌లు వద్ద వాచ్‌మన్‌లు నియమించాలని, సీసీ కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు.

దేశభద్రతలో యువత కీలకం



దేశనాయకుల చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం: ప్రతి పౌరుడు దేశ రక్షణను బాధ్యతగా తీసుకోవాలని వక్త ఎస్.నర్సింహమూర్తి అన్నారు. నగరంలోని ఇండియన్ ఆర్మీకాలింగ్ (భారత సైన్యం పిలుస్తోంది) ఆడిటోరియంలో శారదరామక్రిష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా దేశ భద్రత–యువత బాధ్యత అనే అంశంపై ప్రసంగించారు. ముందుగా స్వామి వివేకనందా, లాల్‌బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎం.రామకృష్ణ, మాజీ సైనికాధికారి పి.గోవిందరావు, ఐఏసీ డైరెక్టర్ బి.వి. రమణ, సీహెచ్ శ్రీకాంత్, ఎస్.నర్సింగరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనందపురం యువత ప్రతిభ



మండల స్థాయిలో గెలిపొందిన ఆనందపురం యువత

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాంగా నిర్వహిస్తున్న ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా వాలీబాల్, కబడ్డీ పోటీల్లో ఆనందపురం గ్రామ యువత ప్రథమ స్థానం కైవాసం చేసుకున్నారు. వీరు నియోజకవర్గం స్థాయిలో పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీఓ కె.నిశ్చల, ఎంఎస్ఓ కొంచాడ బెనర్జీ గురువారం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఎస్.రాజారమేష్, పైల జయరాం, స్వాతి, సురేష్, వెంకటన్నాయుడు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, వైదేహి, భవాని, పీడీలు పాల్గొన్నారు.